


# శివసూర్య

తెలుగు దిన పత్రిక

RNI APTEL : 2023/88704




కర్నూలు సంపుటి : 03, సంచిక : 324 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ఆదివారం -02 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

### ఈ20 పెట్రోల్‌పై కేజ్రీవాల్ యుద్ధం

### 'అధ్యయనం లేదు.. స్పష్టత లేదు' అంటూ తీవ్ర విమర్శలు



ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజలు నష్టపోతారన్న కేజ్రీవాల్

వాహనాల మైలేజ్ గణనీయంగా పడిపోతుందని ఆందోళన

ఈ20 విధానం ఏమాత్రం శ్రేయస్కరం కాదని వ్యాఖ్య

2లో

### అజిత్ దోవల్‌కు లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారం

### అమిత్ షా చేతుల మీదుగా ప్రధానం



పుణేలో తిలక్ 106వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారం అందజేత


కార్యక్రమంలో పాల్గొన్న ఫడ్నవిస్, ఏక్ నాథ్ షిండే, సునేత్ర పవార్

జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతి

2లో

### చంద్రుడిని ఢీకొట్టనున్న స్పేస్‌ఎక్స్ రాకెట్..

### శాస్త్రవేత్తల్లో ఉత్కంఠ



చంద్రుడివైపు దూసుకెళ్తున్న స్పేస్‌ఎక్స్ రాకెట్ పైదశ

గంటకు 8,700 కి.మీ. వేగంతో ఢీకొట్టే అవకాశం

ఐన్‌స్టీన్ క్రేటర్ సమీపంలో ప్రభావం

కొత్త గుంత, ధూళి మేఘం ఏర్పడతాయని అంచనా

2లో

# భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే..

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ..

- ★ ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం: ప్రధాని మోదీ
- ★ ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- ★ రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- ★ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు
- ★ గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని
- ★ చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ
- ★ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




భోగాపురం: పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. మిగతా 2 లో

### ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ కాలేదన్నారు..

# ఫేక్ న్యూస్‌పై కేటీఆర్

- ప్రగతి భవన్‌లో కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పెడితే 150 బెడ్‌రూమ్‌లున్నాయని ప్రచారం చేశారు...మరి ఇప్పుడక్కడ ఎవరుంటున్నారు..?
- రూ.84 వేల కోట్ల ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల కుంభకోణమని ప్రచారం చేశారు
- ఫోన్ ట్యాపింగ్‌లో నన్ను విచారణకు పిలిస్తే పోయాను. ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ అయ్యాయి

నిజం గడప దాటేలోపే అబద్ధం అంగీ లాగేసుకుని ఊరంతా తిరిగి వచ్చేస్తుంది



హైదరాబాద్: సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియాలో, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వస్తే అవును తప్పకుండా (ఫ్యాక్ట్ చెక్) నిజాలను నిర్ధారించుకోవాలని మిగతా 2 లో



2లో

### భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్..

## వైసీపీ ఆసక్తికర ట్వీట్

- ప్రాజెక్టుకు పునాది వేసింది జగనే అన్న వైసీపీ
- అన్ని అనుమతులు జగన్ హయాంలోనే సాధించామని వెల్లడి
- ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర లేదన్న వైసీపీ

అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం



2లో

### ప్రతిపక్షాల హేళనలకు అభివృద్ధితో సమాధానమిచ్చాం రామ్మోహన్ నాయుడు

- భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం సింహద్వారంలా నిలుస్తుందన్న రామ్మోహన్ నాయుడు
- ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వ్యాఖ్య



2లో

### శ్రీశైలం అడవుల్లో పులి మృతిపై విచారణకు ఆదేశించిన పవన్

అది సహజ మరణమా? లేక కుట్ర జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేయాలని సూచన

అటవీ ప్రాంతాల్లో పెట్రోలింగ్, క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని అధికారులకు కీలక ఆదేశాలు


నల్లమల అడవుల్లో బుధవారం తొమ్మిదేళ్ల ఆడపులి మృతదేహాన్ని గుర్తించిన సిబ్బంది

పులి శరీరంపై ఎలాంటి గాయాలు లేవన్న అటవీ అధికారులు

# ఉరకలెత్తుతున్న గోదావరి...

## ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

- గోదావరి నదికి పెరుగుతున్న వరద ఉధృతి
- ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- బ్యారేజీ వద్ద 10 లక్షల క్యూసెక్కులు దాటిన ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో
- భద్రాచలం వద్ద 56 అడుగుల వద్ద కొనసాగుతున్న నీటిమట్టం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచన




గోదావరి: గోదావరి నదికి వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాలు, పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నది మహోగ్ర రూపాన్ని దాల్చుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరడంతో, దాని ప్రభావం మిగతా 2 లో



### స్కిల్ వర్సిటీలో రిసెర్చ్ సెంటర్‌ను

## ఏర్పాటు చేయాలి


- పోర్టులకు అనుసంధానంగా రహదారులను అభివృద్ధి చేస్తాం
- భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నాం
- బిల్‌గేట్స్, బిల్‌క్లింటన్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే.. సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

హైదరాబాద్: స్కిల్ యూనివర్సిటీలో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంజినీరింగ్ కాలేజీల్లోని విద్యార్థులకు మిగతా 2 లో

# పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి

## సీఐఐ ఉత్తరాది ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని
- మీ పెట్టుబడులకు రక్షణ
- వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం
- ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్: పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఉత్తరాది ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడులకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు మిగతా 2 లో



2లో

### ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించిన మంత్రి సీతక్క

- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- మంగపేటలో అధికారులతో కలిసి పర్యటించిన సీతక్క
- వరద నిర్వాసితులతో నేరుగా మాట్లాడిన మంత్రి

## క్యాబినెట్ హోదా పొందిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావును ఘనంగా సన్మానించిన టీఎన్జీఓలు



పెద్దపల్లి,ఆగష్టు: 1,(పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు గారికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించిన సందర్భంగా, అలాగే పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ భవన నిర్మాణానికి మొదటి విడతగా రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీఓ), పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ అధ్యక్షతన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మరియు టీఎన్జీఓ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మొదట రంగాచార్యులు, పవన్ హరీశ్ బ్రాహ్మణ పండితుల త్రయం వేదోచ్చారణతో ఆశీర్వచనాలు అందించి , తదుపరి శాలువ, గజమాల, తలపాగాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీఓ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా టీఎన్జీఓ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం ఉద్యోగులందరికీ ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సంక్షేమం, జిల్లా అభివృద్ధికి ఆయన మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం, టీఎన్జీఓ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్, కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి , స్వప్న, పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ యూనిట్ కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష, భాగ్యమ్మ , వెటరినరీ ఫోరమ్ నుండి సయ్యద్ సాధిక్, అశోక్, మల్లికార్జున్, వెంకన్న వివిధ శాఖల ఉద్యోగులు లక్ష్మణ్ , సంతోష్, రవి, కె శ్రీనివాస్, యు శ్రీనివాస్, అరవింద్, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పొలుసాని సాయి, ఓమేష్, అర్జున్, రాజేష్, రాజశేఖర్, ప్రశాంత్, వెంకటేశం, మధుకిరణ్, అరుణ్, ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సమరసతకు ప్రతీక సంత్ గురు రవిదాస్ మహారాజ్: జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్



పెద్దపల్లి , ఆగస్ట్ 01సమానత్వం, సామాజిక న్యాయం, మానవత్వం మరియు భక్తి మార్గాలకు సంత్ గురు రవిదాస్ మహారాజ్ ప్రతీకగా నిలిచారని జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ కొనియాడారు. సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకుని, జిల్లా బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ మహానీయుని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల, మత, వర్గ వివక్షలకు అతీతంగా ప్రతి మనిషి సమానుడనే గొప్ప సందేశాన్ని ఆయన సమాజానికి అందించారని తెలిపారు. ప్రేమ, సోదరభావం, సేవా తత్వం, నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని తన బోధనల ద్వారా చాటిచెప్పారని, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేటి సమాజంలోనూ ఆయన బోధనలు సమానత్వం, సామాజిక సామరస్యం, మానవ విలువలను పెంపొందించే మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.సంత్ గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆయన ఆశయ సాధన కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా రథయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో కారెంగుల నవీన్, మల్లరపు అరుణ్, జనగామ శివ రామకృష్ణ, మాట్లా మహేష్, కాదసి శంకర్, పొట్నూరి నవీన్, కళ్లేపల్లి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 1:మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా నారాయణ పేట, దామరగిద్ద, కోస్గి మండలాల్లో గుర్తించిన గ్రామాల్లో భూసేకరణ సర్వేను మరింత వేగవం తంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికా రులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబ ర్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, నీటిపారుదల శాఖ అధికారులు, తహసీ ల్దార్లతో కలిసి ఎంఎన్‌కేఎల్ ప్రాజెక్టు భూసేకరణ పురోగ తిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దామరగిద్ద మండలంలోని విఠలాపూర్, గడప, కాన్‌కూర్తి, అన్నాసా గర్, ఉలిగుండం గ్రామాల్లో సర్వే, భూసేకరణ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందో అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అలాగే కోస్గి మండలంలోని నాచారం, తోగాపూర్ గ్రామాల సర్వే పూర్తయిందా లేదా అని సర్వే ల్యాండ్ ఏడీని ప్రశ్నించారు. ఈ రెండు గ్రామాల్లో సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.ముశ్రీఫా, మీర్జాపూర్ గ్రామాల్లో ఎంజాయ్‌మెంట్ సర్వేను వేగవంతం చేయా లని సూచించారు. అలాగే చంద్రవంచ, ముక్తిపాడ్, చెన్నారం గ్రామాల్లోనూ వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అవసరమైతే ఆయా గ్రామాల సర్పంచుల తో మాట్లాడి భూసేకరణ ప్రక్రియ మరింత వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో రమేష్‌కు కలెక్టర్ సూచిం చారు. భూసేకరణలో అర్హులైన భూ యజమా నులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు.వచ్చే శనివారం ఆయా గ్రామాల్లో సర్వే, భూసేకరణ పురోగ తిపై మరోసారి సమీక్ష నిర్వహిస్తానని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు.

## చెత్త సేకరణపై పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



నారాయణపేట ఆగస్టు 1:స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎం రూల్స్ 2026 లో భాగంగా నాలుగు విధాల చెత్త సేకరణ విధానం గురించి జిల్లా కలెక్టర్ పోస్టర్ను ఆవిష్కరిం చారు. ఇందులో గ్రీన్ కలర్ డబ్బాలో తడి చెత్త, బ్లూ కలర్ డబ్బాలో పొడి చెత్త, రెడ్ కలర్ డబ్బాలో శానిట రీ వేస్ట్, బ్లాక్ డబ్బాలో స్పెషల్ కేర్ వేస్ట్ వేసే విధం గా ప్రతి గ్రామపంచాయ తీలో అమలు కావాలని ఎంపీవో లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, డి .ఆర్ డి ఓ, ఎంపి ఓలు, స్వచ్ఛభారత్ మిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే కూటమి లక్ష్యం: తెదేపా మండల నాయకుడు జి వెంకటరామిరెడ్డి-- రెండేళ్ల నమ్మకం ఇంటింటికి టిడిపి కార్యక్రమం









నందవరం,శివసూర్య,ఆగస్టు 1 :అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందవరం,తెదేపా మండల నాయకులు జి వెంకటరామిరెడ్డి లు పేర్కొన్నారు.నందవరం మండలం సోమలగుడురు గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. తదనంతరం గ్రామంలో వాడవాడల తిరుగుతూ టీడీపీ శ్రేణులు ఇంటింటికీ (డోర్ టు డోర్) తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.సంక్షేమం భవిష్యత్తుకు భరోసా అన్ని ప్రాంతాల అభివృద్ధి అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించి,కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే బీవీ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గోపాల్ రెడ్డి, కే వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామలింగారెడ్డి, చంద్ర, తెలుగు వీరేష్ మునుస్వామి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

ముగ్గురు అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం, పండ్ల పంపిణీ

అధైర్యపడొద్దని, అండగా ఉంటామని హామీ





:అశ్వారావుపేట అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధితులకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు పండ్లను అందజేశారు. ?కొనకళ్ళ వెంకటేశ్వరరావు సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న ఎల్ఐసి ఏజెంట్ కొనకళ్ళ రమేష్ తండ్రి వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ?పాస్టర్ దుక్కిపాటి సారిలేశుకుమార్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న ఆర్ సిఎం చర్చి పాస్టర్ దుక్కిపాటి సారిలేశుకుమార్‌ను పరామర్శించి, ఆయనకు పండ్లు, బ్రెడ్ అందజేయడంతో పాటు రూ.3,000 ఆర్థిక సాయం అందించారు. ?గుండె సమీపంలో ట్యూమర్‌తో బాధపడుతున్న బొమ్మగాని లచ్చిబాబును పరామర్శించి, ఆయనకు పండ్లు, బ్రెడ్ అందజేసి రూ.5,000 నగదు సహాయాన్ని అందజేశారు. ?ఈ పరామర్శ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి, డా. ప్రసాద్, కాసాని చంద్రమోహన్, కాసాని పద్మ, అశ్వారావుపేట మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, జజ్జురపు శ్రీరామమూర్తి, అచ్యుతాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంబి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ తగరం జగన్నాథం, సొసైటీ డైరెక్టర్ తెల్లమేకల కన్నయ్య, మాజీ సర్పంచ్ బెల్లం గణేష్, సంతపూరి కొండ, తెల్లమేకల మారేషు, ఎర్రగోర్ల ఆది, నక్కా చిరంజీవి, కొనకళ్ళ చిన్నారావు, వార్డు సభ్యులు కోటమర్తి అప్పారావు, కాసిన చిన్ననాయుడు, నారం రామకృష్ణ, రాంబాబు, కొనకళ్ళ గంగాధర్, పెంటపాటి సతీష్, జూపల్లి భుజంధర్, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, ఆరేపల్లి గోవింద్, మాటూరి మోహన్, పాలవలస జీవనరావు, తగరం హరి, శ్రీను, ఉపసర్పంచ్ సంగీత వీరరాజు, రాజనాల గంగాధర్, పండు, శివ తదితరులు పాల్గొన్నారు.

## 20 28 ఆగస్టు నాటికి ఎస్ఎల్బీసీ సొరంగం ద్వారా

నల్లగొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన లక్ష్యం.

రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్ బి సి సొరంగం ద్వారా నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం అయన నల్గొండ, తిప్పర్తి మండలాలలో విస్తృతంగా పర్యటించారు. తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో గ్రామస్తులతో మంత్రి సమావేశమై మాట్లాడుతూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పజ్జూరు ఎర్రగండ్ల గూడెం మధ్యలో 30 కోట్ల రూపాయలతో 132 కె వి సబ్‌స్టేషన్ ను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక పజ్జూరు గ్రామానికి 8 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.132 కెవి సబ్ స్టేషన్ ద్వారా చుట్టుపక్కల 10 గ్రామాలలో విద్యుత్ సమస్య ఉండదని, అంతేకాక స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పథకం అందిస్తాం



ఎమ్మిగనూరు,శివసూర్య, ఆగస్టు 1:ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టణ ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ముల్లా కలీముల్లా,మాజీ కౌన్సిలర్ ఇషాక్ నాయకత్వంలో రెండు ఏళ్ల నమ్మకం-అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా వార్డులో పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు చాంద్ బాషా,బాలచంద్ర,రాజు,ఇస్మాయిల్,హి దయతుల్లా,అమానుల్లా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో పలు ప్రజా సంక్షేమ అంశాలపై సమీక్ష

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ఆగస్టు 1జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, కామారెడ్డి జిల్లా దివ్యాంగుల సంఘం ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, మైనారిటీ, బీసీ, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలకు ఆవిరితో ఉడికించిన బియ్యం (స్టీమ్ రైస్) సరఫరా, విద్యాసంస్థలకు గ్యాస్ సిలిండర్ల సరఫరా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు కొత్త చౌక ధరల దుకాణాల ఏర్పాటు, ఈ-కేవైసీ నమోదులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ, దీపం పథకం ప్రయోజనాల బదిలీ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి, వారికి అవసరమైన సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ-కేవైసీ నమోదులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నిత్యావసర సరుకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాస్టళ్లు, ప్రభుత్వ విద్యాసంస్థలకు నాణ్యమైన ఆవిరితో ఉడికించిన బియ్యం, గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు చౌక ధరల దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని తెలిపారు.జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిగణించి, సంబంధిత శాఖలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమానికి. సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ. ఐవీ శ్రీకాంత్. రవీందర్. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం రెండేళ్ల నమ్మకం కార్యక్రమంలో ఇంటింటికి టిడిపి నేతలు



నందవరం,శివసూర్య, ఆగస్టు 1: రాష్ట్ర ప్రజానీకానికి అభివృద్ధి సంక్షేమం అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ లు పేర్కొన్నారు.మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రెండేళ్ల నమ్మకం అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా టిడిపి శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను వలన ప్రజలలో మరింత నమ్మకం కుదిరిందని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బివి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,గొర్రెలు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,టైలర్ సోమేశ్ స్వామి,నరసింహులు,స్టూడెంట్ నాయకుడు అర్జున్ యాదవ్,జయరాం,రాము,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా..! - ఐసీడీఎస్ సీడీపీఓ సఫరున్నిసా బేగం వెల్లడి



ఎమ్మిగనూరు(కర్నూలు),తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని, ప్రతి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి ఇవి అత్యంత కీలకమని ఐసీడీఎస్ సీడీపీఓ సఫరున్నిసా బేగం పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని అర్బన్ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సఫరున్నిసా బేగం మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు ప్రసవించిన మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టించాలని స్పష్టం చేశారు. ముర్రుపాలు నవజాత శిశువుకు మొట్టమొదటి టీకాలా పనిచేసి, రోగ నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయని వివరించారు. పుట్టిన మొదటి ఆరు నెలల పాటు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. ఆరు నెలలు నిండిన తర్వాతే ఇతర అనుబంధ పౌష్టిక ఆహారాలను ప్రారంభించాలని తెలిపారు. తల్లిపాలు త్రాగడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషణ అందడంతో పాటు శారీరక, మానసిక వికాసం అద్భుతంగా జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లులలో కూడా భవిష్యత్తులో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలు దరిచేరవని శాస్త్రీయంగా నిరూపితం అయిందన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల గుండా తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే ప్లకార్డులు చేబూని నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులందరితోనూ శిశువులకు క్రమం తప్పకుండా తల్లిపాలు పట్టిస్తామని, వాటి ప్రాముఖ్యతను నలుగురికీ చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టీడీపీ తోనే అభివృద్ధి. గూడూరు ఎమ్మెల్యే పాశిం



గూడూరు :గత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.పోటుపాలెం లో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని అర్హులైన వారికి పెన్షన్లు ఇళ్ల పట్టాలను అందజేశారు.గూడూరు రూరల్ మండలంలోని పోటుపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు., కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరించారు. అర్హులైన వారికి పెన్షన్లు, ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూగత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిశీలకురాలు లక్ష్మి ప్రసన్న, తహసీల్దార్ ఆర్.వి ప్రసాద్, టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, వాటంబేడు హరి , వాటంబేడు శివ కుమార్ , బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం ,పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ధర్మ రాజుల స్వామి దేవస్థాన కుంభాభిషేక ఆహ్వాన పత్రికలు విడుదల



గూడూరు ):గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో ఈ నెల 15 , 16 ,17 వ తేదీల్లో జరగనున్న కుంభాభిషేక పూజా కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, ఈ.వో రవికృష్ణ ఆలయ కమిటీ ఛైర్మన్ వాటంబేడు శివకుమార్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వాటంబేడు హరి, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లో ఆగస్టు 5న స్పాట్ అడ్మిషన్లు




):ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరంలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఆగస్టు 5న మధ్యాహ్నం 3 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సురేష్ బాబు తెలిపారు.స్పాట్ అడ్మిషన్లలో పాల్గొనదలచిన విద్యార్థులు ఆగస్టు 3న కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఏదైనా పాలిటెక్నిక్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులు ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులు కాదని స్పష్టం చేశారు.అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అలాగే ఫీజు చెల్లింపునకు రూ.6,000 నగదు తీసుకురావాలని తెలిపారు.స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీటు పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వర్తించదని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# లెన్స్‌కార్ట్ వ్యవహారంపై అఖిలపక్ష భేటీ
## స్థానిక ఉపాధి, చిన్న వ్యాపారులకు రక్షణ కల్పించాలని డిమాండ్
### స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక






ధర్మవరం, ఆగస్టు 1: ధర్మవరం పట్టణంలో ప్రతిపాదిత లెన్స్‌కార్ట్ షోరూమ్ ఏర్పాటుపై కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో శనివారం అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక, విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక



ఆప్టికల్ వ్యాపారులు, ఉద్యోగులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. స్థానిక ఉపాధి పరిరక్షణ, చిన్న వ్యాపారాల భవిష్యత్తు, కార్పొరేట్ సంస్థల ప్రభావం, సంబంధిత శాఖల స్పందన తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.200 కుటుంబాల జీవనోపాధి పై ప్రభావంధర్మవరంలో దశాబ్దాలుగా ఆప్టికల్ వ్యాపారాల పై ఆధారపడి సుమారు 200 కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని నాయకులు తెలిపారు. గత తొమ్మిది నెలలుగా సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వ్యాపార వర్గాలు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు కూడా మద్దతు ప్రకటించినప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు.

### అనుమతుల పై పూర్తి పారదర్శకత కోరిన నాయకులు

సంబంధిత భవన నిర్మాణ అనుమతులు, కమర్షియల్ వినియోగ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్, ఫైర్ సేఫ్టీ అనుమతులు తదితర అన్ని చట్టబద్ధ అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని సమావేశం కోరింది. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, టౌన్ ప్లానింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందించినప్పటికీ చర్యలు కనిపించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

### మంత్రి జోక్యం చేసుకోవాలని తీర్మానం

ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించి స్థానిక చిన్న వ్యాపారులు, ఉద్యోగుల జీవనోపాధిని పరిరక్షించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

### స్పందించకపోతే ఉద్యమం

ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ, ఆర్ఎస్పీ, సీపీఐ(ఎంఎల్), సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బీ, ఎంఆర్పీఎస్‌తో పాటు ప్రజా, కార్మిక, విద్యార్థి, వ్యాపార సంఘాలు ఐక్యంగా ప్రజాస్వామ్యబద్ధ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు నాయకులు ప్రకటించారు. స్థానిక చిన్న వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి యర్రంశెట్టి రమణ, సీపీఐ(ఎంఎల్) నాయకులు పోలా లక్ష్మీనారాయణ, సీఐటీయూ నాయకులు జేవీ రమణ, బీఎస్పీ నాయకులు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, స్థానిక ఆప్టికల్ వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు తాళలేక వివాహిత మృతి



ధర్మవరం, ఆగస్టు 1; :భర్త వేధింపులు, అప్పుల బాధ తాళలేక ఓ వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ధర్మవరంలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల మేరకు.. ధర్మవరం పట్టణంలోని లక్ష్మీనగర్‌కు చెందిన కె. భాగ్యలక్ష్మి (35) సుమారు 14 సంవత్సరాల క్రితం రాఘవేంద్రను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వ్యాపారంలో నష్టాలు, అప్పులు, మద్యపానానికి బానిసైన భర్త రాఘవేంద్ర తరచూ మృతురాలిని మానసికంగా, శారీరకంగా వేధించేవాడని పోలీసులు తెలిపారు.భర్త వేధింపులు, అప్పుల బాధ భరించలేక తీవ్ర మనస్తాపానికి గురైన భాగ్యలక్ష్మి జూలై 28న ఇంటి వరండాలోని ఇనుప మెట్లకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జూలై 31న సాయంత్రం 6.34 గంటలకు మృతి చెందింది.మృతురాలి తల్లి కొప్పల చోడమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త రాఘవేంద్రపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం విక్రయాలు ప్రారంభం

ధర్మవరం, ఆగస్టు 1; :ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బియ్యం విక్రయ కేంద్రాన్ని ఈ నెల 3 నుంచి ధర్మవరం పట్టణంలోని దుర్గమ్మ గుడి సమీపంలోని మున్సిపల్ గాంధీ పార్క్ కాంప్లెక్స్‌లో ప్రారంభించనున్నట్లు ఆర్డీఓ ఓ. రామ భూపాల్ రెడ్డి తెలిపారు.ప్రతి ఆధార్ కార్డుకు 5 కిలోల బియ్యం అందజేస్తారని, స్టీమ్ రైస్ కిలో రూ.52, రా రైస్ కిలో రూ.50కు విక్రయిస్తారని పేర్కొన్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ధర్మవరం డివిజన్ పరిధిలోని సంబంధిత అధికారులు విక్రయాలను పారదర్శకంగా నిర్వహించి, ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు.



## అర్హులందరికీ సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ధర్మవరం, ఆగస్టు 1;:ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేలా ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి



ఉందని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు.ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో హరీష్ బాబు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు సాకే చంద్రతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.పేదలు, వృద్ధులు, దివ్యాంగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హరీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, నారా కొండయ్య చౌదరి, ధనుంజయ, హరి యాదవ్, నేలకోట రాము, నడిమి గడ్డిపల్లి నరేష్, ప్రవీణ్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రూరల్ మండలంలో 94.1 శాతం పింఛన్ల పంపిణీ

ధర్మవరం, ఆగస్టు 1; న్యూస్):ధర్మవరం రూరల్ మండల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 94.1 శాతం పూర్తయిందని ఎంపీడీవో వెంకటేశు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అధికారులు పింఛన్ కేంద్రాలను తనిఖీ చేస్తూ పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారని చెప్పారు. మొత్తం 6,676 మంది లబ్ధిదారుల్లో 6,282 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.మిగిలిన లబ్ధిదారులకు ఆగస్టు 3లోపు ఇంటి వద్దకే పింఛన్లు అందజేయనున్నట్లు ఎంపీడీవో వెంకటేశు తెలిపారు.

## పింఛన్ల పంపిణీపై కమిషనర్ సంతృప్తి



ధర్మవరం, ఆగస్టు 1;:ధర్మవరం పట్టణంలోని 40 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు.శనివారం పట్టణంలోని పలు పింఛన్ పంపిణీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. పట్టణంలో మొత్తం 17,682 మంది లబ్ధిదారుల్లో 16,857 మందికి పింఛన్లు పంపిణీ చేయగా, 96 శాతం పంపిణీ పూర్తయిందన్నారు.సర్వర్ అనుకూలంగా పనిచేయడంతో పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తయిందని పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారులకు ఆగస్టు 3లోపు ఇంటి వద్దే పింఛన్లు అందజేస్తామని కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు తాగునీటి ట్యాంకుల విరాళం"




ధర్మవరం, ఆ:ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినుల కోసం పరిశుభ్రమైన తాగునీటి సదుపాయం కల్పించేందుకు స్థానిక దాతలు సన్‌ఫీస్ట్ బిస్కెట్ డీలర్ సూర్యనారాయణ, ఏ. నారాయణరెడ్డి తదితరులు తాగునీటి ట్యాంకులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వనితవాణికి అందజేశారు.రూ.40 వేల విలువైన ఈ తాగునీటి ట్యాంకులతో పాటు కొళాయిలు ఏర్పాటు చేసి, పైప్‌లైన్ కూడా వేయించిన దాతలకు ప్రిన్సిపాల్ వనితవాణి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినుల ప్రయోజనార్థం వీటిని పరిశుభ్రమైన ప్రదేశంలో ఏర్పాటు చేసి వినియోగించాలని దాతలు కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సునీత, ప్రభాకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం.. అనంతపురం ఆసుపత్రికి తరలింపు



ధర్మవరం, ఆగస్టు 1; (:ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది.సమాచారం మేరకు.. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎరికల శ్రావణ్ కుమార్ (21), పదో తరగతి వరకు చదివి ప్రస్తుతం కదిరిగేట్ ప్రాంతంలో చీరల పాలిష్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది.ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం అతను అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం.కాగా, శ్రావణ్ కుమార్‌పై 2025లో నమోదైన ఒక పోక్సో కేసు ప్రస్తుతం అనంతపురం పోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో విచారణలో ఉన్నట్లు తెలిసింది. ఆ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ ఆగస్టు 14, 2026న జరగనుంది.

## మృతి చెందిన వీఆర్వో కుటుంబానికి ఆర్‌డీఓ పరామర్శ



ధర్మవరం, ఆగస్టు 1; (ఖ్):తాడిమర్రి మండలం పెద్దకొట్ల గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) కుల్లాయప్ప అనారోగ్యంతో మృతి చెందడంతో, ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఓ. రామ భూపాల్ రెడ్డి శనివారం మర్రిమాకులపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.25 వేల ముందస్తు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి మండల తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొట్లూరులో ఇంటింటా టీడీపీ ప్రచారం

ధర్మవరం, ఆగస్టు 1;):ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శనివారం గొట్లూరు



గ్రామంలో టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. క్లస్టర్ ఇన్‌చార్జి మహేష్ చౌదరి మాట్లాడుతూ, గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తున్నారని, ప్రతి పంచాయతీకి నిధులు విడుదల చేస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

కానాజిగూడలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

మహిళా పొదుపు సంఘాలకు ఉపాధి, స్వయం ఉపాధికి ప్రభుత్వం అండ

స్థానిక ప్రజలకు అందుబాటు ధరల్లో అల్పాహార సేవలు

మల్కాజ్‌గిరి, ఆగస్టు 1:మహిళల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడంలో ఇందిరా మహిళా



శక్తి క్యాంటీన్‌లు కీలక పాత్ర పోషిస్తాయని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడ మెయిన్ రోడ్డులో గ్రీన్ ఫీల్డ్స్ డీమార్ట్ ఎదురుగా శ్రీ దుర్గా మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కూడా ఈ క్యాంటీన్లు దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి మహిళా సాధికారత కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి లత, గౌతమి, జయ మాట్లాడుతూ, క్యాంటీన్‌లో మిర్చి బజ్జి, పునుగులు, సమోసా, వడ, చపాతీ, టీ తదితర అల్పాహార పదార్థాలను నాణ్యమైన ప్రమాణాలతో ప్రజలకు అందుబాటు ధరల్లో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్, ఆల్వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, వీరేశం, సయ్యద్ మోసిన్, తాజుద్దీన్, సురేష్, మహమూద్, దేవేందర్, పవన్, రాజు, ఆశా, శంకర్, ప్రభాకర్, ప్రకాష్ గౌడ్, సుదర్శన్, ముత్యాలు, రాజ్‌కుమార్, కన్నా, సంపత్, స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## భీమ్రావు నగర్‌లో పర్యటించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

పాడైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై కాలనీవాసుల ఆవేదన

వినతిపత్రం స్వీకరించిన మాజీ కార్పొరేటర్

ప్రజలకు అండగా ఉంటానని భరోసా

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



అల్వాల్, ఆగస్టు 1:అల్వాల్ డివిజన్ పరిధిలోని భీమ్రావు నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిశనివారం విస్తృతంగా పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీలోని అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారి రోడ్లపై నీరు నిలిచి బురదమయంగా మారుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం కాలనీవాసులు తమ సమస్యలపై రూపొందించిన వినతిపత్రాన్ని మాజీ కార్పొరేటర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విశాల్, శ్రీధర్, ప్రసాద్, జగదాంబ, రమాదేవి, లత, లక్ష్మీ, పూజ, మంగ, లింగారెడ్డి, శరణ్ గిరి, సాజిద్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ నగర్‌లో నూతన రేషన్ షాపు ప్రారంభం

రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

12 ఏళ్ల నిరీక్షణకు తెరపడిందని స్థానికుల ఆనందం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్



మల్కాజ్‌గిరి, ఆగస్టు 1:మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు బియ్యం, గోధుమలు, పంచదార తదితర నిత్యావసర సరుకులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ నగర్‌లో రేషన్ షాపు ఏర్పాటు కోసం దాదాపు 12 సంవత్సరాలుగా స్థానికులు ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. చివరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ, సహాయ సహకారాలతో రేషన్ దుకాణం ఏర్పాటు కావడం పట్ల కాలనీవాసుల తరఫున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా కొత్త రేషన్ షాపు ప్రారంభం కావడంతో ఇకపై నిత్యావసర సరుకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే సౌకర్యవంతంగా పొందే అవకాశం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మోసిన్, ఎండి తాజుద్దీన్, అహ్మద్, అప్సర్, ఫరీద్, జాకీర్ హుస్సేన్, జావేద్, అసిఫ్, ఫయాజ్, రేషన్ డీలర్ సంజీవ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి -- బీఎల్‌వోలకు కాంగ్రెస్ నాయకుల సూచనలు

భూదేవి నగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నిర్ణీత గడువులోపు ఓటరు నమోదు పూర్తి చేయాలని సూచన

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



అల్వాల్, ఆగస్టు 1:ప్రత్యేక ఓటరు నమోదు ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఎల్‌వోలకు సూచించారు. అల్వాల్ డివిజన్ పరిధిలోని భూదేవి నగర్ పార్కు వద్ద కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అలాగే ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి ప్రక్రియలను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూదేవి నగర్ డివిజన్ అధ్యక్షుడు మల్లెల శివ, సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, రాజేందర్, లక్ష్మణరావు, భాస్కర్, సుదర్శన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మల్లేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే శిశువుకు తొలి రక్షణ కవచం -- రేగులగూడెంలో తల్లి పాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో అవగాహన కార్యక్రమం

ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) ఆగస్టు 1:రేగులగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సహకారంతో ప్రపంచ తల్లి పాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ శిశువుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించడం అత్యంత అవసరమని, తొలి ఆరు నెలల పాటు ఎలాంటి ఇతర ఆహారం, నీరు ఇవ్వకుండా కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు అందించే తొలి వరం తల్లిపాలేనని అన్నారు. శిశువు ఆరోగ్యంగా, బలంగా ఎదగాలంటే తల్లిపాలను మించిన ఆహారం మరొకటి లేదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా తల్లిపాలపై సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, ఇందుకోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, తొలి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలే అందించాలని సూచించారు. అపోహలను నమ్మకుండా వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో తల్లి--శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహారం, వైద్య సేవలు అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలతో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇసం రవి కుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు, మహిళలు, పిల్లలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై నిర్లక్ష్యం వీడాలి

కారేపల్లి జూనియర్ కళాశాలలో సమస్యలపై సీపీఎం, ప్రజా సంఘాల సర్వే

ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనం, ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్

ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) :కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ముందుగా కళాశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం కళాశాలలో సుమారు 380 మంది విద్యార్థులు, 7 గ్రూపులు, 14 సెక్షన్లు ఉన్నప్పటికీ అందుకు తగినన్ని తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ వంటి కీలక విభాగాలు కూడా ఇరుకు గదుల్లోనే కొనసాగుతున్నాయని,

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఏబీవీపీ నాయకుడు సొప్పరి నరేందర్

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో చేరిక

షాద్నగర్ కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి చెందిన ఏబీవీపీ నాయకుడు సొప్పరి నరేందర్ శనివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతో యువత బీఆర్ఎస్‌లో చేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన సొప్పరి నరేందర్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తూ, పార్టీలో తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,సర్పంచులు సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ, వేణు గోపాల చారి, మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, నాయకులు శ్రీహరి యాదవ్, సలీం, రంగు శ్రీకాంత్, అయిలాపురం సంతోష్ రెడ్డి, కాకర్ల సునీల్, చిత్రమోని చెన్నయ్య, సోమరాజు మహేష్, రంగు రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

డ్రగ్స్ పదార్థాలకు దూరంగా ఉండాలని మహాత్మా గాంధీ శాంతి సేన విద్యార్థులకు పిలుపు

మధిర, ఆగస్టు 1:మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో మధిర జూనియర్ కాలేజీ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి మధిర టౌన్ ఎస్సై కిషోర్ పాల్గొని,మాట్లాడుతూ... యువత దేశానికి భవిష్యత్తని, క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ... యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా కుటుంబ విలువలు, దేశ అభివృద్ధికి పాటుపడాలని , విద్యార్థి విద్యార్థులు తన స్నేహితులను డ్రగ్స్‌కు దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలి. ప్రముఖ న్యాయవాది సుబ్రహ్మణ్యం గారు తెలియజేస్తూ మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై చట్టాలు కఠినంగా ఉన్నాయని, అమాయకులైన యువత ఎందరో శిక్షలకు గురవుతున్నారని తెలియజేశారు. చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ

## గిరిజన గురుకులంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**()కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో అధ్యాపక బృందం, సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, గ్రామస్థులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కి సమస్యను వివరించారు. వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన రవీందర్ యాదవ్ పాఠశాల ఆవరణలో సొంత ఖర్చులతో బోర్ వేయించి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందిని గుర్తించి ఆలస్యం చేయకుండా బోర్ ఏర్పాటు చేయించిన రవీందర్ యాదవ్ సేవాభావాన్ని అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్న ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, సర్పంచ్ నర్సమ్మ శ్రీను, మాజీ సర్పంచులు జంగయ్య, సంతోష్ నాయక్, రమేష్, మాజీ ఎంపీటీసీ వడ్డె బాలయ్య, నాయకులు మిట్టు నాయక్, నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, సిరాజోద్దీన్, గోపి నాయక్, యాదగిరి, శ్యామ్ సుందర్ రెడ్డి, సతీష్ గుప్తా, మల్లేష్, హనుమంతు, డీలర్ కుమార్, కోట్యా నాయక్, మోహన్ నాయక్, ఈ. జంగయ్య, చెన్నయ్య, రఘు, శ్రీను, బాబు రాజు తదితరులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.**

## దేశ్ ముఖ్ భూస్వాములను తరిమిన మహావీరుడు.

కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాటి భూస్వాములను నిజాం రజాకార్లను తరిమిన మహావీరుడు కాచం కృష్ణమూర్తిలి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలియజేశారు .వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలోనిదొడ్డి కొమురయ్య భవన్లో కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచి మహోత్సవ తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో సముచిత పాత్రను పోషించారన్నారు. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి ఐలమ్మ భూ పోరాటం దొడ్డి కొమరయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి గారి కార్యాచరణ ముమ్మురమైందని వారన్నారు .భాంచన్ కాల్మొక్త దొరా బక్క చిక్కిన పేదలతో బంధుకు పట్టించి దొరలను జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి కూలి పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తూ గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారని వారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దారతత్వం చేస్తూ గ్రామీణ పేదలకు జీవన ఆధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వేదం చేయడానికి విబిజి రాంజీ

## చెరువుగట్టులో దుకాణం ఇల్లులు పూర్తిగా దగ్ధమై , అపద లో ఉన్న రెండు కుటుంబాలకు వైశ్య వికాస వేదిక తరపున ఆర్థిక సహాయం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .చెరువుగట్టులోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని దుకాణము ఇల్లులు పూర్తిగా దగ్ధమై అవస్థలో ఉన్న రెండు కుటుంబాలకు వైశ్య వికాస్ వేదిక తరపున కాచం సత్యనారాయణ 30 వేల రూపాయలు , నల్గొండ వ్యాపారవేత్త ఉప్పలకోటయ్య 6000 రంగ శ్రవణ్ కుమార్, కర్నాటి ఎల్లయ్య లకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, చండూరు ఒకటవ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి, బెస్ట్ సేవా సొసైటీ అధ్యక్షులు బుక్కా ఈశ్వరయ్య, కాచం శేఖర్ ,వాస విద్యాసాగర్, బుస్సా శ్రీనివాస్, నార్కట్పల్లి మండల అధ్యక్షులు బిల్లకండి శ్రీకాంత్ ,పట్టణ అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్ ,గౌరవ అధ్యక్షులు ఇడు కుల్ల బిక్షమయ్య ,దేవస్థాన కమిటీ డైరెక్టర్ ఇడుకుళ్ళ సంపత్, వాసవి అన్నపూర్ణ సత్రం అధ్యక్షులు రంగా సీతయ్య ,పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొనినారు

## చందానగర్‌లో బంగారు దుకాణంలో భారీ చోరీ

-- బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలోని

షాప్‌ను లక్ష్యంగా చేసుకున్న దుండగులు

-- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు

సైబరాబాద్:చందానగర్‌లోని ఓ బంగారు దుకాణంలో జరిగిన భారీ చోరీ స్థానికంగా కలకలం రేపింది. బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలో ఉన్న గోల్డ్ షాప్‌లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి విలువైన బంగారు ఆభరణాలను అపహరించినట్లు సమాచారం. శనివారం ఉదయం దుకాణం తెరిచిన యజమాని లోపల వస్తువులు చెల్లాచెదురుగా కనిపించడంతో పాటు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై అప్రమత్తమైన చందానగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. క్లూస్ టీమ్ సహాయంతో దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. దుండగులు ఏ మార్గంలో దుకాణంలోకి ప్రవేశించారు, ఎంత మొత్తంలో బంగారం చోరీకి గురైంది, చోరీకి ఒకరే పాల్పడ్డారా లేక ముఠాగా వచ్చారా అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. చోరీకి గురైన బంగారు ఆభరణాల విలువపై యజమాని నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు వెల్లడించారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.